www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శనివారం | 27-9-2025 | పేజీలు: 10 + 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 163 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, తిథి: పంచమి మ.12.04 తదుపరి షష్ఠి, నక్షత్రం: అనూరాధ రా.1.08, తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం: లేదు, దుర్ముహూర్తం: ఉ.6.08-7.43, అమృతఘడియలు: మ.1.26-3.14, రాహుకాలం: ఉ. 9.00-10.30, సూర్యోదయం: 6.08, సూర్యాస్తమయం: 6.03 | వికారాబాద్-మేడ్చల్*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఐలమ్మకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న కలెక్టర్ మను చౌదరి, జిల్లా అధికారులు

మేడ్చల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం మేడ్చల్ - మల్కాజి గిరి కలెక్టరేట్‌లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వినోద్, హరిప్రియ, ఝాన్సీరాణి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

6

జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు కుండపోతగా వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. చెరువులు, ప్రాజెక్టులు అలుగెత్తాయి. జిల్లా కేంద్రంలోని శివసాగర్ అలుగెత్తింది. మూసీ, కాగ్నా, కక్రవేణి నదులు ఉధృతంగా ప్రవహించగా, చించల్‌పేట వద్ద మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. పరిగి మున్సిపాలిటీలోని పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వాగులు ఉధృతిగా ప్రవహించడంతో పలు మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అత్యధికంగా కులకచర్ల మండలం, ముజాహిద్‌పూర్‌లో 97.5మి.మీ. వర్షపాతం నమోదైంది.

జలదిగ్బంధంలో పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాంనగర్‌కాలనీ





పెద్దేముల్ మండలం ఇందూర్‌లో ఇంట్లోకి చేరిన వరద నీరు



నవాబుపేట: గంగ్యాడలో నీట మునిగిన పత్తి పంట



బషీరాబాద్: జీవన్గి వద్ద నీట మునిగిన మహాదేవలింగేశ్వరాలయం



బొంరాస్‌పేట్: అలుగు పారుతున్న బొంరాస్‌పేట్ పెద్ద చెరువు

కుండపోత

రోజంతా దంచికొట్టిన వాన

- పొంగి పొర్లిన వాగులు, వంకలు
- అలుగెత్తిన చెరువులు, ప్రాజెక్టులు
- పలుమార్గాల్లో నిలిచిన రాకపోకలు
- వాగులో వ్యక్తి గల్లంతు.. మునిగిన పంటలు
- పరిగిలో పలు కాలనీలు జలదిగ్బంధం
- వికారాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ
- ముజాహిద్‌పూర్‌లో 97.5 మి.మీ వర్షపాతం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, సెప్టెంబరు 26: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వికారాబాద్ నుంచి ధన్నారం రోడ్డు, వికారాబాద్ మద్గుల్ చిట్టంపల్లి, వికారాబాద్ బూర్గుపల్లి, వికారాబాద్ గిరిగేట్‌పల్లితో వికారాబాద్ ద్యాచారం పాటు తదితర రోడ్లు భారీ వరద కారణంగా రాక పోకలు నిలిచిపోయాయి. ధన్నారం వాగును అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. వికారాబాద్ పట్టణం రామ మందిరం వద్ద భారీ వృక్షం కింద పడగా ఆటో ధ్వంసమైంది. నవాబుపేట మండలంలోని పంట పొలాల్లో వరద నీరు చేరడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. గంగ్యాడ గ్రామంలో పత్తి పంటలు నీట మునిగాయి. మోమిన్‌పేట్ మండల పరిధిలోనూ వర్షం దంచికొట్టింది. కాస్లబాద్‌లోని నందివాగు ప్రాజెక్టు, కాస్లబాద్, రాళ్లగూడుపల్లి వంతెనలపైకి భారీగా వరద నీరు చేరింది. టేకులపల్లి అయమ్మ, ఎన్కతల పెద్ద చెరువులు జలకళను సంతరించుకున్నాయి. మర్పల్లి మండలంలోని సిరిపురం మల్లన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మర్పల్లి నుంచి

మిగతా 4వ పేజీలో...

వర్షపాతం వివరాలు (మి.మీలలో..)

వికారాబాద్	85.5
మదన్‌పల్లి	83.5
మోమిన్‌పేట్	80.3
కులకచర్ల	76.9
నవాబ్‌పేట	74.8
ధారూరు	62.1
పరిగి	61.1
దోమ	48.6
మర్పల్లి	49.3
యాలాల	38.5
బొంరాస్‌పేట్	39.9
తాండూరు	33.3
కొడంగల్	31.5
దుద్యాల్	28.0
దౌల్తాబాద్	14.5

వికారాబాద్ : అలుగు పారుతున్న శివసాగర్ చెరువు



నిలిచిన రాకపోకలు..

జిల్లాలో నస్కల్ - పరిగి, మైలారం-నాగారం, చించల్‌పేట్ -అక్నాపూర్, ధారూరు - నాగసమందర్, మోమిన్‌కలాన్- మోమిన్‌కుర్దు, మోమిన్‌పేట్ - మర్పల్లి, ఆలంపల్లి - గిరిగెట్‌పల్లి, ధన్నారం - బురాన్‌పల్లి తదితర మార్గాల్లో వాగులు ఉధృతిగా ప్రవహించడంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయాయి.



పరిగి శివారులో వాగును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

24 గంటలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున అధికారులను అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శుక్రవారం ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పొంగిపొర్లుతున్న వాగులు, వరదలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించినందున రాబోయే 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయనతో పాటు పరిగి, వికారాబాద్ మునిసిపల్ కమిషనర్లు జాకీర్ అహమ్మద్, పోలీసులు తదితరులు ఉన్నారు. అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి మున్సిపాలిటీలు, మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.



ట్రాన్స్‌పోర్టు కంపెనీలో
అగ్నిప్రమాదం

» రూ.50 లక్షల ఆస్తినష్టం.. రెండు బైకులు దగ్ధం

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి మునిరాబాద్‌లోని పంజాబ్- హర్యానా ట్రాన్స్‌పోర్టులో గురువారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గుర్తించిన ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఎంతో శ్రమించి సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదం రూ.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని, అందులో రెండు బైక్‌లు పూర్తిగా దగ్ధమయ్యాని ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



గరుడవాహన సేవలో
అనంతుడు

వికారాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలంపల్లి శ్రీ అనంత పద్మనాభస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నిత్య వాహన పూజలో భాగంగా శుక్రవారం స్వామివారిని గరుడ వాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి పద్మనాభం, కార్య నిర్వాహణాధికారి నరేందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో..



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు కీసరగుట్టలోని అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో అలంకరించారు. అదే విధంగా ఆలయ ఆవరణలో చండీహోమం నిర్వహించారు.

-కీసర, సెప్టెంబర్26 (ఆంధ్రజ్యోతి)



కరెన్సీ నోట్లతో అమ్మవారు

దౌల్తాబాద్ మండలంలోని బాలంపేటలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల విశ్వాసం అబ్బురపరుస్తోంది. ఐదో రోజు అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో రూ.29,96,8000 కరెన్సీ నోట్లతో అలంకరించారు. బాలంపేట్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

-దౌల్తాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి)

రోడ్ల అభివృద్ధికి నిధులివ్వండి

» కేంద్ర మంత్రి గడ్కరీకి స్పీకర్ ప్రసాద్‌కుమార్ విజ్ఞప్తి

వికారాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్, తాండూరు నియోజకవర్గాల పరిధిలో పలు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్.. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి నాగపూర్‌కు వెళ్లిన స్పీకర్.. కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మన్నెగూడ - వికారాబాద్ - తాండూరు - జహీరాబాద్ - బీదర్ రోడ్డు (135 కిలోమీటర్లు), తాండూరు - పెద్దేముల్ - కోట్‌పల్లి - మోమిన్‌పేట్ - సదాశివపేట్ రోడ్డు (63 కిలోమీటర్లు), మారేపల్లి - మదనంతపూర్, రొంపల్లి - బంట్వారం రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరారు. కోకాపేట్ - మోమిన్‌పేట్ - బుదేరా రోడ్డు, వికారాబాద్ - మోమిన్‌పేట్, కొత్తగడి - బంట్వారం, కేసారం - తొర్మామిడి రోడ్లతో పాటు ఇతర రోడ్ల అభివృద్ధికి సహకరించాలని వారు కేంద్ర మంత్రిని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వారి వెంట పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్, మాణిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రి గడ్కరీని సన్మానిస్తున్న స్పీకర్, ఎమ్మెల్యే



ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిది

వికారాబాద్, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆమె చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగ్యానాయక్ మాట్లాడుతూ ఆమె పోరాటం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్‌వో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డీటీడీవో కమలాకర్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీపీఆర్‌వో చెన్నమ్మతో పాటు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫలక్‌నుమాలో ఉగ్రమూకలంటూ ఫోన్

ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో రైలు నిలిపివేత.. అన్ని బోగీల్లో ముమ్మర తనిఖీలు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాష్ట్రం హౌరా నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో ఉగ్రవాదులున్నారనే ఫోన్‌కాల్ ఆధారంగా రైల్వే పోలీసులు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 9.55 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌కు రైలు చేరుకోగానే రైలును అక్కడ నిలిపి అన్ని బోగీల్లో తనిఖీలు చేపట్టారు. దీంతో 23 బోగీల్లో ప్రయాణిస్తున్న దాదాపు రెండు వేల మంది ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చర్లపల్లి ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్ మీనన్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో ప్రయాణికులు, వారి లగేజీలను చెక్ చేశారు. బంగ్లాదేశ్ నుంచి ఉగ్రవాదులు మరణాయుధాలతో ప్రయాణిస్తున్నారని రైల్వే పోలీసులకు అందిన సమాచారంతో అప్రమత్తమై ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. గంట పాటు తనిఖీలు నిర్వహించినా రైల్లో ఉగ్రమూకలు ఎవరూ లేరని నిర్ధారించుకొని రైలును సికింద్రాబాద్‌కు పంపించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. మల్కాజ్‌గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎస్‌వోటీ, ఇంటలిజెన్స్ అధికారులతో పాటు స్థానిక సీఐ బాలస్వామి, క్రైం సీఐ శ్రీనివాస్ తనిఖీల్లో పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



ప్రారంభానికి
సిద్ధంగా ఏటీసీ

నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి 3

172 సీట్లు పూర్తిగా భర్తీ

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి 3

అదనపు కలెక్టర్ రాధికాగుప్తా


పిండివంటలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ఆకట్టుకున్న పిండి వంటలు

రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా స్వయం, సహాయక సంఘాలు తయారు చేసిన పిండివంటల ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) శ్రీనివాస్ సందర్శించి స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పిండి వంటలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ మెప్మా వెంకటనారాయణ, మెప్మా ఏవో జైత్‌రాం, డీఎంసీ ఇందిరా, సిబ్బంది అశోక్, కృష్ణ, చైతన్య పాల్గొన్నారు.

బీజేపీ నేతల స్వచ్ఛ భారత్


పీహెచ్‌సీలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న నాయకులు

శామీర్‌పేట, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు తప్పెట్ల నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని మూడుచింతలపల్లి పీహెచ్‌సీలో శుక్రవారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ హాజరై ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం మూడుచింతలపల్లి ప్రధాన చౌరస్తాలో వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌నాయక్, నాయకులు రవీందర్, జాం సుధాకర్, శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, దొండ మహేష్, పరమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌టీసీలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్


సీడీ ఆవిష్కరిస్తున్న గోపాల్‌రెడ్డి, తదితరులు

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): గుండ్లపోచంపల్లి మున్సిపల్ కండ్లకోయ పరిధిలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో శుక్రవారం సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ 8వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి యూఎస్ఏ, యూకె, జర్మనీ, మలేషియా, ఇరాన్ వంటి దేశాల నుంచి 900 పేపర్స్ సబ్‌మిట్ చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీఈవో అభినవ్‌రెడ్డి, సెక్రటరీ వసంతలత, ప్రిన్సిపాల్ ఏ.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కేఐటీ డైరెక్టర్ సురేష్‌చంద్ర సతపతి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ కె.స్వజనరాజు, వి.నరేష్‌కుమార్, అషుతోష్ సక్సెనా, ధర్మాజీరావు, ఎస్.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


వాగు వద్ద పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును, వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు వెళ్లకూడదని సూచించారు. శిథిలావస్థలో ఉన్న వంతెనలపై, వరద ప్రవాహం ఉన్న రోడ్లపై వెళ్లొద్దని కోరారు. అకాల వర్షాల వల్ల దాదాపు అన్ని రకాల పంటలు పాడైపోయాయని, ప్రభుత్వం నష్టపోయిన పంట రైతులకు సత్వరమే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం

చేవెళ్ల, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): ఫిజియోథెరపీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. చేవెళ్లలో డాక్టర్ రవీందర్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎన్ను జంగారెడ్డి, ప్రభాకర్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, సాయికిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో జ్ఞాన సంపద

» జూనియల్ సివిల్ జడ్జి కాటం స్వరూప


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి స్వరూప

ఆమనగల్లు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనంతో జ్ఞాన సంపద పెరుగుతుందని ఆమనగల్లు జూనియల్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది శశికాంత్ మడుపు సహకారంతో రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రంథాయాలన్ని శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్, న్యాయవాదులతో కలిసి ప్రారంభించారు. గ్రంథాలయం ఏర్పాటుకు పుస్తకాలు, ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్ సమకూర్చిన శశికాంత్‌ను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంచి ఆలోచనలు రావాలంటే పుస్తక పఠనం చేయాలని సూచించారు. గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు దాతలు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ కార్తీక్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ, మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు అంజనేయులు, ఉపాధ్యక్షుడు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్‌గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ, క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేశ్, న్యాయవాదులు జమీల్ అహ్మద్, లక్ష్మణ రాజు, మల్లేశ్, మధుగౌడ్, గణేశ్‌గౌడ్, మహేశ్, శివకుమార్, శ్రీనివాస్, బీక్యానాయక్, సర్దార్ నాయక్, శ్రీశైలం, మురళీకృష్ణ, సూపరింటెండెంట్ మురళీధర్, వర్ధన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా ఏటీసీ

» నేడు తాండూరులో ప్రారంభించనున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

» అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో శిక్షణ, ఉద్యోగాలు

» 172 సీట్లకు గాను పూర్తిగా భర్తీ



తాండూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ యువతలో శిక్షణ నైపుణ్యాలు పెంపొందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీ) మంజూరు చేయగా అందులో తాండూరు కూడా సెంటర్ కూడా ఒకటి. ఒక్కో ఏటీసీ నిర్మాణానికి రూ.60 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో 80 శాతం నిధులు టాటా టెక్నాలజీ లిమిటెడ్(టీటీఎల్) సమకూర్చగా ఏటీసీల నిర్మాణం, విద్యుదీకరణ తదితర పనుల నిర్మాణానికి 15 శాతం నిధులను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇప్పటికే తరగతులను ప్రారంభించారు. తాండూరు ఏటీసీలో 172 సీట్లకు పూర్తిగా భర్తీ అయ్యాయి. జిల్లాలో తాండూరుతోపాటు వికారాబాద్, మర్పల్లి, కేంద్రాలకు కూడా ఏటీసీ సెంటర్లు మంజూరయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం 50 కేంద్రాల్లో ఈ సెంటర్లను ప్రారంభించనున్నారు. తాండూరు ఏటీసీ సెంటర్‌ను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

మల్టీనేషనల్ కంపెనీలతో ఒప్పందం

ఏటీసీలో సంవత్సరం, రెండేళ్ల కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాటా, టాటా నెల్కోటెక్, ఎక్స్‌పర్ట్, డెల్, ఇన్ఫోసిస్ తదితర నేషనల్, మల్టీ నేషనల్ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మరి కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ గేట్‌వే అడాప్ట్ ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్ వివిధ పారిశ్రామికవేత్తలతో శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పించే విషయమై చర్చలు జరుపుతున్నారు. పరిశ్రమలు అవసరాలకు అనుగుణంగా ఏటీసీలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా టీగేట్ చర్యలు తీసుకుంటున్నది.

కోర్సుల వివరాలు

మానుఫ్యాక్చరింగ్, ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్, మానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసియన్ యుజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫయర్(మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కోర్సులు ఉన్నాయి.

రైతులు తిరగబడితే పతనమే..

» పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్న కాంగ్రెస్

» మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతులు తిరుగుబాటు చేస్తే ప్రభుత్వ పతనం తప్పదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, గుర్కా జైపాల్‌యాదవ్ హెచ్చరించారు. ఆమనగల్లులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్‌ను మార్చి చిన్న, సన్న కారు రైతులను వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు, రైతుల అభిప్రాయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. రైతులు తిరగబడక ముందే, సచివాలయం ముట్టడించక ముందే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు వీడి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సయ్యద్ ఖలీల్, సైదులుగౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, గండికోట శంకర్, బాస్కర్, మహేశ్, వెంకటేశ్, నిరంజన్ పాల్గొన్నారు.


మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎంను ఆశీర్వదిస్తున్న చిన జీయర్‌స్వామి

సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం అద్భుతం

» మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్ల

శంషాబాద్‌రూరల్, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ ముచ్చింతల్‌లో ఉన్న సమతామూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని శుక్రవారం మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం రాజేంద్ర శుక్ల కుటుంబ సభ్యులు సందర్శించారు. అంతకు ముందు వేద పండితులు డిప్యూటీ సీఎం కుటుంబ సభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వర్ణ విగ్రహం, 108 దివ్య దేశాలు, శ్రీశ్రీశ్రీ సమతామూర్తి స్వామి (పెద్ద జీయర్‌స్వామి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన జీయర్‌స్వామి ఆలయ విశేషాలు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం మహా అద్భుతంగా నిర్మించారన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను, ధర్మాన్ని కాపాడడంలో చిన జీయర్‌స్వామి ముందుంటారన్నారు. అనంతరం చిన జీయర్‌స్వామి డిప్యూటీ సీఎం కుటుంబ సభ్యులకు మంగళశాసనములు, తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద జీయర్‌స్వామి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అహోబిల జీయర్‌స్వామి, దేవానాథ జీయర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి

అదనపు కలెక్టర్ రాధికాగుప్తా


చిన్నారులతో ముచ్చటిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

శామీర్‌పేట, సెప్టెంబర్ 26(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా భరోసనిచ్చారు. శుక్రవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మరాశిపేటలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని, శామీర్‌పేటలోని మూడో కేంద్రాన్ని ఆమె జిల్లా సంక్షేమాధికారి, ఐసీడీఎస్ సీడీపీవో నాగశారదతో కలిసి సందర్శించారు. శామీర్‌పేట మూడో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె అక్కడ కనీస వసతులు లేక టీచరు, సిబ్బంది, చిన్నారులు పడుతున్న అవస్థలను, చూసి చలించిపోయారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని సిబ్బంది వాపోయారు. స్పందించిన అదనపు కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన సదుపాయాలను కల్పించాలని తూంకుంట మున్సిపల్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. బొమ్మరాశిపేటలోని అంగన్‌వాడీ కేంద్రానికి కూడా అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తానని భరోసా ఇచ్చారు. అంతకు ముందు కేంద్రాల్లోని చిన్నారులతో కలిసి కూర్చొని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆటపాటలతో సంతోషంగా కాసేపు ముచ్చటించారు. ఇటీవల ప్రారంభించిన గోడల పేయింటింగ్ పనులను పరిశీలించారు. సీడీపీవో శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, అంగన్ వాడీ టీచర్లు ఉన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ

చేవెళ్ల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దసరా ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ పరిసరలు గోవింద నామ స్మరణంతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 7 గంటలకు వేంకటేశ్వర స్వామివారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని కోలాటాం ఆడి ఆకట్టుకున్నారు. స్వామి వారి బ్రహోత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దేవుని వామనాచార్యులు, అర్చకులు అనంతం, వాసు, శ్రీపాదు, కన్నా, వైభవ్, భక్తులు, ఆయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


సింహ వాహనంపై స్వామివారు

పట్టుదలతో చదివి.. విజేతలుగా నిలిచి

గ్రూప్ -1 ఉద్యోగులుగా సెలక్ట్ అయిన ఉమ్మడి జిల్లావాసులు


గణపతి(ఏఏవో)

మహేశ్వరం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రూప్ 1 ఫలితాల్లో 269వ ర్యాంక్ సాధించిన తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ గ్రామానికి చెందిన గణపతి అసిస్టెంట్ ఆడిటర్ అధికారి(ఏఏవో)గా ఉద్యోగం సాధించాడు. గణపతి చిన్నప్పటి నుంచి కృషి పట్టుదలతో చదివి మంచి ఉద్యోగం సాధించడంతో మంఖాల్ గ్రామస్తులు గణపతిని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు.

ఎంపీడీవోగా క్రాంతికుమార్


క్రాంతికుమార్

బొంరాస్‌పేట్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బొంరాస్‌పేట్ మండల కేంద్రానికి చెందిన న్యాయవాది గోపాల్ కుమారుడు క్రాంతికుమార్ గ్రూప్ వన్ ఫలితాల్లో సత్తా చాటాడు. గ్రూప్ వన్‌లో ఉద్యోగం సాధించడంతో ఎంపీడీవోగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా క్రాంతికుమార్‌ను బొంరాస్‌పేట్ మండల ప్రజలు, తోటి స్నేహితులు అభినందించారు.

డీఎస్పీగా ఓంకార్‌యాదవ్



ధారూరు, సెప్టెంబర్ 26(ఆంధ్రజ్యోతి): నాగసమందర్ వాసి గ్రూప్ - 1 ఉద్యోగం సాధించారు. మండలంలోని నాగసమందర్ గ్రామానికి చెందిన మామిళ్ల శంకరప్ప, యాశోద దంపతుల కుమారుడు మామిళ్ల ఓంకార్ యాదవ్ ఇంటర్ తర్వాత జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ కోసం ఐఐటీ రామయ్య ఇన్‌స్టిట్యూట్‌లో కోర్స్ చేశారు. నేతాజీ సుభాష్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆల్‌ఓవర్ ఇండియా టాప్ కాలేజీలో సీఎస్‌సీ పూర్తి చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని గురుగావ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేశారు. మూడేళ్ల క్రితం ఉద్యోగం వదిలి వేసి గ్రూప్-1కు సిద్ధమయ్యాడు. మంచి ర్యాంకు సాధించి డీఎస్పీ ఉద్యోగం సాధించాడు. మండలంలో నాగారం, నాగసమందర్ గ్రామాల నుంచి ఇద్దరు డీఎస్పీలుగా ఎంపికకావటంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

ప్రజాపాలనతో ప్రతీ ఒక్కరికి మేలు

» నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

ఆమనగల్లు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనతో ప్రతీ ఒక్కరికి మేలు జరుగుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కడ్తాల మండలం పల్లెక తండాలో టీజీఐబీసీ నిధుల నుంచి రూ.కోటి తో నిర్మించే అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం రాత్రి 12 గంటలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు పాలకుర్ల అద్దాల రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్, నాయకులు పాలకుర్ల మహేందర్, శ్రీను నాయక్, దీప్లనాయక్, నర్సింహనాయక్, సీతారామ్‌నాయక్, మోతీలాల్, నరేందర్, సీతారామ్, పాండు, బద్రు, గౌని లక్ష్మయ్య, భీష్మాచారి పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

» మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

» పాలకవర్గం రాజీనామా చేయాలి: రైతులు


మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన 45వ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ సక్రమంగా జరగలేదని ఆరోపించారు. ఘట్‌కేసర్ రైతులకు దాదాపు రూ.9 కోట్ల రుణాలు మాఫీ కావాల్సి ఉందన్నారు. దీనిపై అవసరమైతే ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. అయితే రైతు రుణమాఫీ జరుగకపోవడానికి సహకార సంఘం అధికారులు, పాలకవర్గం తప్పిదాలే కారణమని పలువురు రైతులు, ఆయా పార్టీల నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం రాష్ట్రమంతా రుణమాఫీ చేసి రెండేళ్లు కావస్తున్నా ఇక్కడి రైతులకు మాత్రం రుణమాఫీ జరగలేదని వాపోయారు. తక్షణమే పాలకవర్గం రాజీనామా చేయాలని రుణమాఫీ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కొద్ది సేపు గందరగోళ పరిస్థితి నెలకొన్నది. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎండీ రహుల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు


థావుదేకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న దశరథం

తలకొండపల్లి, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ సేవాదల్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు అక్టోబరు 13 నుంచి 18 వరకు హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగుల దశరథం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి రావాలని శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్‌తో కలిసి ఏఐసీసీ జాతీయ కార్యదర్శి థావుడేకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు దశరథం తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అలైన్‌మెంట్‌ను మార్చి న్యాయం చేయాలి

కడ్తాల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలని మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్ అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో బీదర్ నుంచి మహేశ్వరం వరకు చేపడుతున్న 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 19వ రోజుకు చేరాయి. దీక్షలో గానుగుమర్ల తండాకు చెందిన పాండునాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్, లక్ష్మ నాయక్ కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీదర్ నుంచి మహేశ్వరం వరకు చేపడుతున్న హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ మార్చి పంట పొలాల మీదుగా చేపట్టడం సరికాదన్నారు. దీక్షలో కడారి రామకృష్ణ, పెంటారెడ్డి, వెంకట్రాములు గౌడ్, రాములు, రాజేందర్ యాదవ్, నర్సింగ్ రాజు, దేవ్, లక్ష్మణ్, గోరటి కృష్ణ ఉన్నారు.

దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

ఆమనగల్లు, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని దసరా ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఆమనగల్లు పట్టణంలోని హనుమాన్ ఆలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. దసరా ఏర్పాట్లపై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ఏఈ వెంకటేశ్, కమిటీ సభ్యులు దుర్గయ్య, అప్పం శ్రీను, గోరటి నర్సింహ, శ్రీకాంత్ సింగ్, కాలే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


వికారాబాద్: ధన్నారం వాగును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్


తాండూరు: వర్షానికి వరి పొలంలో నిండిన నీరు


దోమ-పాలెపల్లి మధ్యలో రోడ్డుపై ప్రవహిస్తున్న వాగు


కులకచర్ల: అల్లాపూర్ వద్ద రోడ్డుపై పారుతున్న వాగు

కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

మోమిన్‌పేట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. జొన్న, మొక్కజొన్న, పత్తి పంటల్లోకి భారీగా వరద నీరు చేరింది.

కొడంగల్‌లో నిలిచిన రాకపోకలు

కొడంగల్ నియోజకవర్గంలోని వాగులు, చెరువులు, కుంటలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. పంటలు నీటమునగడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. చిట్లపల్లి- ఖాజఅహ్మద్‌పల్లి, ఎరన్‌పల్లి- ఆశమ్మకుంట తండాల మధ్యలోని వాగులు ఉధృతంగా ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. దుద్యాల మండలంలోని లగచర్ల మట్టి రోడ్డు భారీ వర్షాల నేపథ్యంలో బురదమయంగా మారడంతో రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్ సూచించారు.

పరిగిలో కాలనీలు జలమయం


పరిగిలోని పలుకాలనీలు జలమయమయ్యాయి. పరిగిలో 12సె.మీ వర్షపాతం నమోదైంది. లక్నాపూర్ ప్రాజెక్టు నిండి అలుగు పారుతోంది. పరిగి-నస్కల్ గ్రామాల మధ్య రోడ్డుపై ఉధృతంగా వాగు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మిట్టకోడూరు చెరువు సైతం అలుగుపారింది. బీసీ కాలనీ, ఖాన్‌కాలనీ, సాయిరాం కాలనీలు పూర్తిగా వరద నీటిలో చిక్కుకున్నాయి. ఇళ్లలోకి వరద చేరడంతో నానా ఇబ్బందులు పడ్డారు. కులకచర్ల మండలంలోనూ భారీవర్షాలకు జనజీవనం స్తంభించింది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేదు. దోమ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువులు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. దోమ, పాలెపల్లి వాగు, బ్రాహ్మణపల్లి, దిర్సంపల్లి వాగు, గోడుగోనిపల్లి, మైలారం వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద నీరు రోడ్లపైకి రావడంతో వాహనదారులు పడ్డారు.

పరవళ్లు తొక్కుతున్న కాగ్నా నది

తాండూరులోని కాగ్నా నది వరద ఉధృతితో పరవళ్లు తొక్కుతోంది. తాండూరు - హైదరాబాద్ రోడ్డు మార్గంలోని వరిపొలాలు నీట మునిగాయి. తాండూరు పట్టణంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ యాదగిరి ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం డీఈ మణిపాల్, మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్లు ఉమేశ్, వెంకటయ్య వివిధ విభాగాల అధికారులు, వార్డు అధికారులతో సమీక్షించారు. తాండూరు మండల పరిధిలోని బొంకూరు, సంగెంకలాన్, గోనూరు, వీరశెట్టిపల్లి గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బిజ్వార్ - బొంకూరు మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగెంకలాన్ గ్రామం చుట్టూ వాగులు పొంగిపొర్లాయి. గోనూరు, నారాయణపూర్ తదితర ప్రాంతాల్లో కంది, పత్తి, సోయాబీన్ పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. తెలంగాణ-కర్ణాటక సరిహద్దులో కొత్లాపూర్ దిడ్డి వాగు పొంగి పొర్లింది. యాలాలలోని కోకట్ బ్రిడ్జిపై నుంచి భారీ వరద ప్రవహించడంతో యాలాల నుంచి తాండూరుకు రాకపోకలు స్తంభించాయి. కోకట్ వంతెన వద్ద రెవెన్యూ ఆర్‌ఐలు చరణ్ కుమార్, వేణు అక్కడికి చేరుకుని పర్యవేక్షించారు. ప్రజలు బయటికి రావద్దని యాలాల ఎస్‌ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. బషీరాబాద్‌లో జీవన్గి, నవాంద్గీ కాగ్నానది వరద నీరు పెరుగుతూ ఉప్పొంగింది. దీంతో జీవన్గి వద్ద కాగ్నానది ఒడ్డున గల శ్రీమహాదేవలింగేశ్వరాలయానికి వరద నీటిలో జల దిగ్బంధమైంది.

వాగులో వ్యక్తిగల్లంతు

కోట్‌పల్లి: కొత్తపల్లికి చెందిన చింతకింది రవి, ఎదిరింటి ప్రేమ్‌కుమార్ బంట్వారం మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కొత్తపల్లి చెరువు అలుగు దాటే ప్రయత్నంలో బైక్‌తో పాటు ఇద్దరూ కొట్టుకుపోగా ఎదురింటి ప్రేమ్‌కుమార్ చెట్టును పట్టుకుని బయటపడ్డాడు. చింతకింది రవి (36సంవత్సరాలు) అనే వ్యక్తి గల్లంతు కావడంతో స్థానికులు గాలిస్తున్నారు.


మోమిన్‌పేట్: అలుగు పారుతున్న కొత్తబాద్, నందివాగు ప్రాజెక్టు


తాండూరు: పరవళ్లు తొక్కుతున్న కాగ్నా నది


మర్పల్లి: పొంగిపొర్లుతున్న సిరిపురం మల్లప్ప వాగు


ధారూరు: రుద్రారం-నాగసముందర్ గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న కోట్‌పల్లి ప్రాజెక్టు అలుగు


దుద్యాల: లగచర్లలో బురదమయంగా మారిన రోడ్డుపై నాట్లు వేస్తూ నిరసన తెలుపుతున్న గ్రామస్తులు


పరిగి-నస్కల్ గ్రామాల మధ్య రోడ్డుపై ప్రవహిస్తున్న వరద


బషీరాబాద్-తాండూరు మార్గంలో జుంటివాగు పరవళ్లు


నాగారం- అన్నారం మధ్య ప్రమాదకరంగా మారిన కల్వర్టును పరిశీలిస్తున్న తహసీల్దార్ దీపక్ శ్యాంసన్


కొడంగల్: చిట్లపల్లి-ఖాజఅహ్మద్ పల్లి వాగును పరిశీలిస్తున్న తహసీల్దార్ దీపక్‌శ్యామ్సన్


తాండూరు రూరల్: సంగెంకలాన్ వాగు ఉధృతిని పరిశీలిస్తున్న కరన్‌కోట్ ఎస్‌ఐ రాథోడ్ వినోద్, పోలీసులు


పెద్దేముల్: తట్టెపల్లి సమీపంలో పొంగిప్రవహిస్తున్న వాగు

వికారాబాద్ రామమందిరం రోడ్డుపై నేలకూలిన భారీ వృక్షం



యాలాల: కోకట్ కాగ్నా బ్రిడ్జిపై పైనుంచి ప్రవహిస్తున్న వర్షం నీరు

మహాలక్ష్మీ అలంకరణలో అమ్మవారు


ఘట్‌కేసర్: పూజల్లో సుధీర్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్

ఘట్‌కేసర్ రూరల్/ ఘట్‌కేసర్/ బషీరాబాద్/ ధారూరు, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎదులాబాద్‌లోని ద్విశక్తి మాతా ఆలయంలో, బషీరాబాద్‌లో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ మాజీ ఉపసర్పంచ్ అకిటి సుధాకర్‌రెడ్డి, జవ్వాజీ లింగం ముదిరాజ్, బింగి రాజేందర్ గౌడ్, శ్రవణ్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో శ్రీరామ కళ్యాణ కామేశ్వరి నవశక్తి దేవాలయంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేకపూజలు చేశారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాంగగా శుక్రవారం అమ్మవారు మహాకాళికాదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమించ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ధారూరులో అమ్మవారు చండీదేవిగా దర్శనమిచ్చారు.


ఎదులాబాద్‌లో..


అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో..

ఆడబిడ్డలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి


వికారాబాద్: చాకలి ఐలమ్మకు బీఆర్‌ఎస్ నివాళి

వికారాబాద్/చౌడాపూర్/తాండూరు/యాలాల/కులకచర్ల, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆడ బిడ్డలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి అని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. ఆయన నివాసంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షుడు రామ్‌రెడ్డి, నాయకులు కమాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి సుభాన్‌రెడ్డి, మల్లికార్జున్, మల్లేశం, సురేష్, గోపి, దశరథ్‌రెడ్డి పాల్గొన్నారు. చౌడాపూర్‌లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ వహిదాఖాతున్, ఎంపీడీవో సోమలింగం, డిప్యూటీ తహసీల్దార్ సిమ్రిన్ షేఫాలి తదితరులు పాల్గొన్నారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమీషనర్ యాదగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ డీఈ మణిపాల్, మేనేజర్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. యాలాల మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ వద్ద సీపీఎం మండల కార్యదర్శి యు.బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్యలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కులకచర్లలోని ఎంపీడీవో కార్యాలయంలో రజక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ఐలమ్మకు ఘన నివాళులర్పించారు. కులకచర్లలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, వెంకటేశ్, మైపాల్, చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరిలో..

మేడ్చల్ టౌన్/శామీర్‌పేట/కీసర/ఘట్‌కేసర్ రూరల్: మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మూడుచింతలపల్లిలోని ప్రధాన చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, మాజి సర్పంచ్ జాం రవి, వివిద పార్టీల నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కీసరలో రజకసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జయంతి వేడుకల్లో నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎదులాబాద్ రజకసంఘం అధ్యక్షుడు సుక్కయ్య, నాగేష్, శ్రీనివాస్, సాయిలు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

కులకచర్ల/ఘట్‌కేసర్ రూరల్: సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో ప్రతీ రోజు రాత్రి హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పోచారం మున్సిపాలిటీ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ సీఈవో సూర్యదేవర నీలిమ, డీన్లు సంపద ప్రచూరీ, వసుద, డాక్టర్ లక్ష్మి, హెచ్‌వోడీలు సవిత, శిరీష, అధ్యాపకురాళ్లు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


కులకచర్ల మండలం తిరుమలాపూర్‌లో..


ఘట్‌కేసర్ రూరల్: అనురాగ్ యూనివర్సిటీలో..

133 మందికి ఉద్యోగాలు

మేడ్చల్ టౌన్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగు కళాశాలలో జరిగిన గ్రాండ్ గురు క్యాంపస్ రిక్రుట్‌మెంట్ డ్రైవ్‌లో 133మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించినట్లు కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ డ్రైవ్‌లో వివిధ కంపెనీలలో 133మంది విద్యార్థులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. 21 మంది విద్యార్థులకు రూ.6లక్షల నుంచి రూ.8లక్షల ప్యాకేజీతో ఉద్యోగం లభించిందన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

క్రైం కార్నర్

అనుమానాస్పదస్థితిలో కూలీ మృతి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ కూలీ మృతిచెందిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నందగావ్, మండ్లా గ్రామానికి చెందిన దేవదాస్ బంజారే(21) పోచారం మున్సిపాలిటీ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ లేబర్ క్యాంప్‌లో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం పనిముగించుకొని ఫోన్ మాట్లాడుతుండగా భవనంపై నుంచి పడ్డాడు. దీంతో తీవ్రగాయాలపాలవగా అంబులెన్స్‌కు సమాచారం అందించగా వైద్యసిబ్బంది ప్రథమచికిత్స అందించేలోపే దేవదాస్ మృతిచెందాడు. మృతుడు నెలరోజుల క్రితమే కార్మికుడిగా పనిలో చేరినట్లు అతడి కుటుంబసభ్యులు తెలిపారు. దేవదాస్ ప్రమాదవశాత్తు భవనం నుంచి కిందపడ్డాడా? లేదా ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజువర్మ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): కర్ణాటక నుంచి గుట్టుచప్పుడు కాకుండా డిఫెన్స్ మద్యాన్ని తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుల అరెస్టుచేసి మద్యంను స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటకకు చెందిన శివశంకర్‌రెడ్డి, చెంగిచర్లకు చెందిన గోగికర్ విజయభాస్కర్‌కు బస్సులో మద్యం సీసాలు పంపించాడు. శుక్రవారం మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని విజయ్‌భాస్కర్, రవిలు వాహనంలో చెంగిచర్లకు వస్తున్నారు. చెంగిచర్ల చౌరస్తాలో వాహనాలు తనిఖీలో కర్నాటకకు చెందిన డిఫెన్స్ 70 సీసాలు, విజయ్ భాస్కర్ ఇంట్లో మరో 69మద్యం సీసాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విజయ్‌కుమార్, రవిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు.

హానికరమైన రసాయన డ్రమ్ములను పడేసిన వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): చందుపట్లగూడ సమీపంలో మూడు డ్రమ్ములను గుర్తుతెలియని వ్యక్తులు పడేశారని స్థానికులు పోలీసులకు, పొల్యూషన్ బోర్డు అధికారులకు సమాచారం అందించారు. వాటి నుంచి నురుగు రావడంతో పాటు తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో టీజీపీసీబీ ఏఈఈ రాజ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని డ్రమ్ములను పరిశీలించారు. అందులో ఆక్సలిల్ క్లోరైడ్ అనే హానికరమైన రసాయనపదార్థం ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తులో ఆ డ్రమ్ములు పీర్జాదీగూడలోని సినాక్ లాబోరేటరీస్ సంస్థవిగా గుర్తించారు. టీజీపీసీబీ ఏఈఈ రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు అట్టి సంస్థ యజమాని మహేష్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలస్వామి తెలిపారు.

వైన్స్ టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్/మోమిన్‌పేట్/పరిగి, సెప్టెంబర్ 26 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 12మద్యం దుకాణాలకు 2025-27కు సంబంధించి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రాఘవీణా పేర్కొన్నారు. వచ్చే 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 9దుకాణాల ఓపెన్‌ఆల్ అని, గౌడ సామాజిక వర్గానికి రెండు దుకాణాలు, ఎస్సీ సామాజిక వర్గానికి ఒకటి రిజర్వు చేసినట్లు తెలిపారు. మోమిన్‌పేట్‌లో మూడు, మర్పల్లిలో ఒకటి, బంటారంలో ఒక షాపునకు టెండర్‌లను ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సహదేవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పరిగిలోని 15మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.నీరజాదేవి తెలిపారు. ఒకటి ఎస్టీకి, మూడు ఎస్సీలకు, 11 దుకాణాలు ఓపెన్ కేటగిరికి రిజర్వు చేసినట్లు తెలిపారు. కొడంగల్‌లో 8కి గానూ 2గౌడ సామాజిక వర్గానికి, మిగతా ఆరు మద్యం దుకాణాలకు ఓపెన్ కేటగిరి కింద దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

వ్యాపారంలో రాణించాలి



వ్యాపారంలో రాణించాలని మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని ఎదులాబాద్ రోడ్డులో మేడబోయిన మితేష్ ఏర్పాటు చేసిన శుక్రవారం వారు బేకరీని ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేష్, మహేష్ గౌడ్, అంజిరెడ్డి, మాధవరెడ్డి, ముత్యాలు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. - ఘట్‌కేసర్, సెప్టెంబరు 26

అంబులెన్స్‌లో ప్రసవం

బషీరాబాద్: మైల్వార్ గ్రామానికి చెందిన శివకాంతమ్మ(21)కి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108అంబులెన్స్‌కు ఫోన్‌చేశారు. తాండూరులోని మాతా శిశు, ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో కాశీంపూర్ వద్దకు రాగానే నొప్పులు అధికమై మార్గమధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చిందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. తల్లి, బిడ్డా క్షేమంగా ఉన్నారని ఈఎంటీ హరీష్ తెలిపారు.

రెస్టారెంట్‌కు రూ.10వేల జరిమానా

వికారాబాద్: పట్టణంలోని అనంతబార్ అండ్ రెస్టారెంట్‌లో ఆరోగ్యానికి ముప్పు కలిగించే దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. డైనింగ్ టేబుళ్లపై ఉప్పు, కారంపొడి డబ్బాల్లో పురుగులు కన్పించడంతో కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మునిసిపల్ అధికారులు తనిఖీలు చేసి రూ.10వేల జరిమానా విధించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పరిగి/బొంరాస్‌పేట్/దోమ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాలకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా నాందర్‌పూర్ గ్రామానికి చెందిన వెంకటయ్యకు రూ.60వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. దోమ మండలంలోని బొంపల్లి, బొంపల్లి తండాకు చెందిన నలుగురికి రూ.లక్షా 70వేలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

కనుల పండువగా శ్రీవారి కల్యాణం

వికారాబాద్: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి రజతోత్సవ బ్రహోత్సవాలు ఐదో రోజు శుక్రవారం కనుల పండుగగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ, ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మేడ్చల్ టౌన్: పేదోడి ఇంటి కళ సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సుభాష్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ వికాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యాదయ్య, సుధాకర్, యాదయ్య, స్వామి, మల్లేష్, రమేష్, అశోక్ పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో జానపద కళాకారుల ప్రదర్శనలు

బొంరాస్‌పేట్: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో జిల్లాకు చెందిన జానపద కళాకారులు అశోక్ మాస్టర్ ఆధ్వర్యంలో 60 మందితో కూడిన నాలుగు బృందాలకు ధింసా, గుస్సాడి, లంబాడి, కోయ నృత్యాలు ప్రదర్శించే అవకాశం దక్కింది. ఈనెల 25 నుంచి 27 వరకు ఈ ప్రదర్శనలు కొనసాగుతాయని అశోక్‌మాస్టర్ తెలిపారు.

పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు

శామీర్‌పేట: శామీర్‌పేట, బొమ్మరాశిపేట గ్రామాల్లో శుక్రవారం మౌలాలిలోని ఎమ్మెస్ రెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఐజీఎఫ్ స్వచ్ఛంద సంస్థ, దాట్ల ఫౌండేషన్ బయోలాజికల్ ఈ కంపెనీ వారు సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ కంటి ఆస్పత్రికి చెందిన వైద్యులు నరేందర్, సుదర్శన్ 130 మందికి కంటి పరీక్షలను చేశారు.

పౌర సరఫరాల ముఖ్య కార్యదర్శికి ఆర్‌ఐపై ఫిర్యాదు

తాండూరు: తెల్లరేషన్ కార్డుల జారీలో లబ్ధిదారుల నుండి డబ్బులు తీసుకున్నాడని తాండూరు మండల ఆర్‌ఐ గోపిపై శుక్రవారం నాయకులు ఇర్షాద్ ఫిర్యాదు చేశారు. ఇదివరకే ఆర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా విచారణకు ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు తహసీల్దార్ విచారణ జరపలేదని చర్యలు చేపట్టలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

319 కుక్కలను రేబిస్ నివారణ టీకాలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 319కుక్కలకు రేబిస్ నివారణ టీకాలును వేశారు.

హకీంపేట్‌లో ఉచిత వైద్య శిబిరం

దుద్యాల: హకీంపేట్ పీహెచ్‌సీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 62 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేసినట్లు వైద్యురాలు వందన తెలిపారు. ఈ నెల 30న దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

సొసైటీ అభివృద్ధికి సహకరించాలి

పెద్దేముల్: రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సహకారం సంఘం అభివృద్ధికి సహకరించాలని తట్టెపల్లి పీఏసీఎస్ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది.

విధుల పట్ల నిర్లక్ష్యం తగదు

బషీరాబాద్: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని ఎంపీవో విజయ్‌కుమార్ హెచ్చరించారు. నవాల్గ, భోజ్యానాయక్‌తండా పంచాయతీల్లో సీనియర్ అసిస్టెంట్ శేర్‌ఖాన్‌తో కలిసి శుక్రవారం పర్యటించారు. ఎంపీవో పంచాయతీలోని వివిధ రికార్డులను పరిశీలించారు.

శిక్షణకు ఏర్పాట్లు పూర్తి

తాండూరు రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రొసిడింగ్ అధికారుల శిక్షణకు పంచాయతీరాజ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. ఈ శిక్షణ శుక్రవారం ప్రారంభం కావాల్సి ఉండగా, భారీ వర్షాల కారణంగా నేటి(శనివారం)కి వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు విరాళం

దోమ: కొండాయపల్లిలో ఈ నెల 28న అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా గ్రామానికి చెందిన బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యానాయక్ శుక్రవారం రూ.50వేలు విరాళం అందజేశారు.

ఊరెళ్లే పోలీసులకు సమాచారమివ్వాలి

కులకచర్ల: దసరా సెలవుల్లో కుటుంబ సమేతంగా ఇళ్లకు తాళం వేసి ఊరికి వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్‌ఐ రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి: గడిసింగాపూర్ ఫిడర్‌లో వర్షాలవల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ ఏఈ హరికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది చెరువులోని నీటిలో ఈదివెళ్లి విద్యుత్ స్తంభాలను ఎక్కి నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ సిబ్బంది సేవలను గ్రామస్తులు అభినందించారు.

ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీడ్రా

పరిగి: దసరా సందర్భంగా ఆర్టీసీ లక్కీడ్రా పథకాన్ని అమలు చేస్తోందని ఆర్టీసీ పరిగి డీఎం కె.కృష్ణమూర్తి తెలిపారు. సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు ఈ పథకం అమలులో ఉంటుందని తెలిపారు. డిలక్స్, సూపర్‌లగ్జరీ, హైటెక్ వంటి బస్సుల్లో ప్రయాణించే వారు మాత్రమే ఈ లక్కీడ్రాకు అర్హులని తెలిపారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

నవాబుపేట/ కొడంగల్ రూరల్/మోమిన్‌పేట్/మర్పల్లి: జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ సురేశ్వరస్వామి ఆధ్వర్యంలో, కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పిన్సిపాల్ నర్సింహరెడ్డి అధ్యక్షతన, మోమిన్‌పేట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో, మర్పల్లిలో ప్రిన్సిపాల్ స్వర్ణలత విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని తెలిపారు.